### బిల్లు తిరస్కరణ

కులవివక్ష వ్యతిరేక బిల్లును అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ గెవిన్ న్యూసమ్ అక్టోబర్ 7న తిరస్కరించారు. ఇది అనవసరమైన బిల్లు అని, కులవివక్షను నిషేధిస్తూ కాలిఫోర్నియా రాష్ట్రంలో చట్టాలు ఉన్నాయన్నారు. పౌరులు ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? ఎక్కడ నివసిస్తున్నారు? అనేదానితో సంబంధం లేకుండా కాలిఫోర్నియాలో ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించేందుకు అర్హులని పేర్కొన్నారు. 'లింగ, జాతి, రంగు, మతం, జాతీయత పలు ఇతర అంశాల ఆధారంగా ఉండే రకాల వివక్షను కాలిఫోర్నియా ఇప్పటికే నిషేధించింది. ఈ బిల్లును ఇటీవల కాలిఫోర్నియా రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. ఈ బిల్లును వీటో చేస్తూ గవర్నర్ న్యూసమ్ తీసుకున్న నిర్ణయాన్ని ఇండియన్-అమెరికన్ కమ్యూనిటీ స్వాగతించింది.

# మూడు జాతీయ పార్కులను కలిగిన ఏకైక నగరం ఏది?




**1. ఈశాన్య భారతదేశంలోని ప్రధాన జల విద్యుత్ కేంద్రాలను, వాటి ప్రదేశాలతో జతపర్చండి?**
ఎ. దోయాంగ్ — 1. అరుణాచల్‌ప్రదేశ్
బి. గోమతి — 2. అసోం
సి. కోపిలి — 3. త్రిపుర
డి. రంగనది — 4. నాగాలాండ్
1) ఎ-4, బి-2, సి-1, డి-3
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-2, బి-1, సి-4, డి-3

**2. 2022 నాటికి గల ఇన్‌స్టాల్ చేసిన సామర్థ్యం ఆధారంగా కింది పవన విద్యుత్‌ను ఉత్పత్తి చేసే రాష్ట్రాలను అవరోహణాక్రమంలో అమర్చండి?**
ఎ. మహారాష్ట్ర — బి. గుజరాత్
సి. తమిళనాడు — డి. కర్ణాటక
1) ఎ, బి, సి, డి — 2) సి, డి, బి, ఎ
3) సి, బి, ఎ, డి — 4) బి, డి, ఎ, సి

**3. కింది అటవీ రకాల్లో ఏది సముద్ర తీరం/ పోటు/ చిత్తడి అడవులకు చెందింది?**
1) ఆల్పైన్ అడవి — 2) మడ అడవి
3) ఉష్ణమండల ఆకురాల్చే అడవి
4) ఉష్ణమండల ముళ్ల అడవి

**4. కింది వాటిలో పశ్చిమ కనుమల్లోని పర్వత మార్గం కానిది ఏది?**
1) థాల్ ఘాట్ — 2) భోర్‌ఘాట్
3) పాల్‌ఘాట్ — 4) ఇంద్రహార్‌ఘాట్

**5. గోధుమలు, వరి, చక్కెర, వేరశనగ ఉత్పత్తి, చేపల పెంపకంలో భారతదేశం స్థానం?**
1) నాలుగో — 2) ఐదో
3) రెండో — 4) మూడో

**6. భారతదేశ విద్యుత్ ఉత్పత్తిలో వివిధ రంగాల వాటాలకు సంబంధించి కింది వాటిని పరిశీలించండి.**
ఎ. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి మొదటి స్థానంలో ఉంది
బి. పునరుత్పాదక విద్యుత్ వనరుల వాటా మూడో స్థానంలో ఉంది
సి. అణు విద్యుత్ ఉత్పత్తి అతి తక్కువగా ఉంది
**సరైన జవాబును గుర్తించండి?**
1) ఎ, బి — 2) బి, సి
3) ఎ, సి — 4) అన్నీ సరైనవే

**7. కేరళ తీర ప్రాంతం పొడవునా లభ్యమయ్యే మోనజైట్ ఇసుక నిల్వల్లో కింది ఏ ఖనిజం ఉంది?**
1) థోరియం — 2) మైకా
3) బాక్సైట్ — 4) యురేనియం

**8. చిలాయ్-కలాన్ అంటే ఏమిటి?**
1) మేఘాలయలో తాజాగా అత్యధిక వర్షపాతం నమోదైన గ్రామం
2) లఢక్‌లోని 50 రోజుల తీవ్రమైన చలికాలం
3) బంగ్లాదేశ్, మేఘాలయ సరిహద్దుల్లోని అతి లోతైన నది
4) కశ్మీర్‌లోని 40 రోజుల తీవ్రమైన చలి కాలం

**9. కింది ఏ నది డెల్టాను ఏర్పరచదు?**
1) మహానది — 2) గోదావరి
3) గంగా — 4) తపతి

**10. భితర్‌కనిక జాతీయ పార్క్ నివేదిక 2020 ప్రకారం ఉప్పు నీటి మొసళ్ల జనాభా పెరిగింది. ఈ భితర్‌కనిక జాతీయ పార్క్ ఎక్కడ ఉంది?**
1) ఒడిశా — 2) జార్ఖండ్
3) ఛత్తీస్‌గఢ్ — 4) పశ్చిమబెంగాల్

**11. 'పశ్చిమ అలజడులు' ఉత్తర భారతదేశంలో పంటలపై ఏ ప్రభావాన్ని కలిగిస్తాయి?**
1) శీతాకాలంలో ఇవి మొక్కల్ని వెచ్చగా ఉంచడానికి సహాయపడతాయి
2) చలికాలం వర్షాలతో పంటలకు మేలు చేస్తాయి
3) మిడడతలతో పంటలకు నష్టం కలిగిస్తాయి
4) పంటలకు అత్యధిక నష్టాన్ని కలిగిస్తాయి

**12. కింది ఏ కొండల్లో పశ్చిమ, తూర్పు కనుమలు కలుస్తాయి?**
1) కార్డమమ్ కొండలు — 2) షెవరాయ్ కొండలు
3) నీలగిరి కొండలు — 4) అన్నామలై కొండలు

**13. సుందర్బన్ ప్రాంతంలో విస్తారంగా ఉన్న నేలలు?**
1) ఎర్ర నేలలు — 2) కంకర నేలలు (లాటరైట్)
3) ఒండ్రు నేలలు — 4) నల్ల నేలలు

**14. పశ్చిమ దిశకు ప్రవహించే పశ్చిమ కనుమల నదులు డెల్టాలను ఏర్పరచవు. కారణం?**
1) నదిలో నీటి వేగం తక్కువగా ఉండటం
2) పశ్చిమ కనుమల్లో విస్తృతంగా ఉన్న పచ్చదనం
3) నిటారైన ప్రవణత ఉండటం
4) కొత్త పదార్థాలు లేకపోవడం

**15. కింది వాటిలో పగడపు దిబ్బలు (కోరల్ రీఫ్స్) లేని ప్రాంతం?**
1) అండమాన్, నికోబార్ దీవులు
2) కచ్ అగాథం — 3) మన్నార్ అగాథం
4) సుందర్బన్స్

**16. కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి?**
ఎ. భారతదేశంలో వస్త్ర పరిశ్రమ అతిపెద్ద అత్యంత సంఘటితమైన పరిశ్రమ
బి. భారతదేశంలో గుజరాత్ మొదటి అతిపెద్ద నూలు వస్త్ర ఉత్పత్తి రాష్ట్రం
సి. భారతదేశం నుంచి ముడి పత్తిని దిగుమతి చేసుకునే అతిపెద్ద దేశం దక్షిణ కొరియా
డి. భారతదేశంలో వస్త్ర పరిశ్రమ అతిపెద్ద అత్యంత సంఘటితమైన పరిశ్రమ
1) ఎ, బి — 2) బి, డి
3) సి, డి — 4) అన్నీ సరైనవే

**17. లక్నో విమానాశ్రయానికి ఏ నాయకుని పేరు పెట్టారు?**
1) చరణ్ సింగ్ — 2) బిజుపట్నాయక్
3) బీఆర్ అంబేద్కర్ — 4) వల్లభాయ్ పటేల్

**18. కింది వాక్యాలను పరిశీలించండి.**
ఎ. రూర్కెలా స్టీల్ ప్లాంట్‌ను జర్మనీ సహాయంతో స్థాపించారు
బి. దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్‌ను యూఎస్ఎస్ఆర్ సహాయంతో స్థాపించారు
సి. భిలాయ్ స్టీల్ ప్లాంట్‌ను 1973లో స్థాపించారు
**పై వాక్యాల్లో సరైనవి ఏవి?**
1) ఎ, బి — 2) బి, సి — 3) సి — 4) ఎ

**19. భారతదేశంలో కాలువల సాగునీటి విషయంలో అతిపెద్ద విస్తీర్ణం గల నాలుగు రాష్ట్రాలు?**
1) మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, బీహార్
2) గుజరాత్, కర్ణాటక, జార్ఖండ్, ఒడిశా
3) ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్
4) ఉత్తరప్రదేశ్, కేరళ, పంజాబ్, పశ్చిమబెంగాల్

**20. మైకా ఉత్పత్తి నిల్వల విషయంలో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో ఏ స్థానంలో ఉంది?**
1) మొదటి స్థానం — 2) నాలుగో స్థానం
3) మూడో స్థానం — 4) రెండో స్థానం

**21. దేశంలోని ప్రధాన ఓడరేవులు, వాటి లక్షణాలతో ఏర్పడిన వాటిలో సరైన జతలు?**
ఎ. కాండ్ల- పోటుపాటు ఓడరేవు
బి. జవహర్‌లాల్ నెహ్రూ- భూపరివేష్టిత ఓడరేవు
సి. ట్యుటికోరిన్- సహజ ఓడరేవు
డి. విశాఖపట్నం- అంతర్గత ఓడరేవు
1) ఎ, సి — 2) బి, డి
3) ఎ, బి, సి — 4) అన్నీ సరైనవే

**22. కింది ఏ జనాభా గణాంకాల్లో భారతదేశంలో స్త్రీ పురుష నిష్పత్తి అత్యల్పంగా నమోదైంది?**
1) 1981 — 2) 1991 — 3) 2001 — 4) 2011

**23. భారతదేశంలో మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లోని గిరిజనులు పిలిచే క్రమం వరుసగా..**
1) ఖాసిస్, మికిర్స్, ముండాస్, షోంపెన్స్
2) అబోర్స్, బడగస్, చెంచు, వార్లిస్
3) భాటియాస్, గార్స్, ఖాసిస్, కోలాస్
4) బైగాస్, గడ్డిస్, చిరు, రూషియాలు

**24. భారతదేశంలో రెండో పొడవైన జాతీయ జల మార్గం?**
1) జవహర్ కాలువ — 2) బకింగ్‌హామ్ కాలువ
3) సట్లెజ్ యమున లింక్ కాలువ
4) శారద కాలువ


**25. అర్ధ చంద్రాకారంలో ఉండి బార్కన్ ఇసుక దిబ్బలు భారతదేశంలోని ఏ ప్రాంతాల్లో కనిపిస్తాయి?**
1) జైసల్మేర్ — 2) రైన్ లోయ
3) గోబి ఎడారి — 4) అటకామా ఎడారి

**26. సాత్పూరా, వింధ్య పర్వత శ్రేణులు ఏ రకమైన శిలలకు సంబంధించినవి?**
1) అవక్షేప శిలలు — 2) రూపాంతర శిలలు
3) క్షార శిలలు — 4) బాహ్య అగ్ని శిలలు

**27. 'మాజులీ' అంటే ఏమిటి?**
1) ఇది పశ్చిమ బెంగాల్ సంప్రదాయ నృత్యం
2) ఇది మిజోరంలో అత్యధిక ప్రజలు మాట్లాడే భాష
3) ఇది అసోంలోని అతిపెద్ద నదీ ద్వీపం
4) ఇది మేఘాలయాలోని అతి ఎత్తయిన వేసవి విడిది

**28. భారతదేశంలో ఏర్పాటు చేసిన మొదటి జల విద్యుత్ ప్రాజెక్ట్ ఏది?**
1) శివసముద్రం — 2) భాక్రానంగల్
3) దామోదర్ లోయ — 4) కొయనా

**29. హిమాలయ పర్వతాలకు సంబంధించి కింది వాటిని పరిగణించండి?**



ఎ. హిమాలయాలు నిర్మాణ పరంగా గోపుర పర్వతాలు
బి. హిమాలయాలు ప్రపంచంలోని ఉత్కృష్ణ, అత్యంత కఠినమైన పర్వత శ్రేణుల్లోని భాగం
సి. హిమాలయాలు దాదాపు 2,400 కి.మీ. దూరం వరకు విస్తరించి ఉన్నాయి
డి. హిమాలయాల్లోని అన్ని ప్రముఖ శిఖరాలు హిమాద్రి శ్రేణిలో ఉన్నాయి
**సరైన సమాధానాన్ని ఎంచుకోండి?**
1) బి, సి, డి — 2) ఎ, బి, సి
3) ఎ, డి — 4) ఎ, బి, సి, డి

**30. 2021లో మొత్తం దేశంలో జరిగే పసుపు సాగు, పండ్ల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్ర స్థానాలు?**
1) పసుపు సాగులో 8, పండ్ల ఉత్పత్తిలో 1
2) పసుపు సాగులో 6, పండ్ల ఉత్పత్తిలో 2
3) పసుపు సాగులో 1, పండ్ల ఉత్పత్తిలో 8
4) పసుపు సాగులో 2, పండ్ల ఉత్పత్తిలో 6

**31. భారతదేశంలో పట్టణ ప్రాంతంలో మూడు జాతీయ పార్కులను కలిగిన ఏకైక నగరం ఏది?**
1) హైదరాబాద్ — 2) భోపాల్
3) గాంధీనగర్ — 4) కోయంబత్తూర్

**32. సుందర్బన్స్‌కు సంబంధించి కింది వాటిని పరిగణించండి.**
ఎ. సుందర్బన్స్ ప్రపంచంలోనే అతిపెద్ద డెల్టా కలిగిన ప్రాంతం
బి. ఇది అనేక ద్వీపాలను కలిగి ఉంది
సి. పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాస్ జిల్లాలో ఉంది
డి. తూర్పు సరిహద్దులో బంగ్లాదేశ్ ఉంది
**సరైన జవాబును ఎంచుకోండి?**
1) ఎ, సి, డి — 2) ఎ, బి, సి
3) ఎ, బి డి — 4) అన్నీ సరైనవే

**33. మంచినీటి తాబేళ్ల సంరక్షణ కేంద్రం మొట్టమొదటిసారిగా ఎక్కడ ప్రారంభించారు?**
1) ఒడిశాలోని చిల్కా సరస్సులో
2) బీహార్‌లో భాగల్పూర్ అటవీ డివిజన్‌లో
3) మహారాష్ట్రలోని చంద్రపూర్ అటవీ డివిజన్‌లో
4) ఆంధ్ర-తమిళనాడు సరిహద్దులోని పులికాట్ సరస్సులో

**34. ఒండ్రు నేలకు సంబంధించి సరికాని అంశాన్ని గుర్తించండి.**
1) అత్యధిక భాగం నైట్రోజన్ ఉంటుంది
2) తేమ తక్కువ ఉంటుంది
3) చాలా సారవంతమైనది
4) దున్నడానికి సులువైనది

**35. తెహ్రీ ప్రాజెక్ట్‌ను ఏ నదిపై నిర్మించారు?**
1) జీలం — 2) భాగీరథి
3) సట్లెజ్ — 4) రాం గంగ

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1-2, | 2-4, | 3-2, | 4-4, | 5-3, |
| 6-3, | 7-1, | 8-4, | 9-4, | 10-1, |
| 11-2, | 12-3, | 13-3, | 14-3, | 15-4, |
| 16-2, | 17-1, | 18-4, | 19-3, | 20-1, |
| 21-1, | 22-2, | 23-4, | 24-1, | 25-1, |
| 26-1, | 27-3, | 28-1, | 29-1, | 30-3, |
| 31-1, | 32-4, | 33-2, | 34-1, | 35-2. |

**జీ గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
ఏకేఎస్ ఐఏఎస్ ఇన్‌స్టిట్యూట్
అశోక్‌నగర్, హైదరాబాద్
9966330068

